కృష్ణా, గోదావరి జలాలు అందడం అదృష్టం

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

వైరాటౌన్, ఆగస్టు 8 : ఉమ్మడి జిల్లా రైతాంగానికి ఒకవైపు కృష్ణా, మరోవైపు గోదావరి జలాలు అంద డం ఎంతో అదృష్టమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. వైరాలో ఈ నెల 15న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనే బహిరంగ సభా స్థలితోపాటు సీతారామ ప్రాజెక్టు పనులను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 15న నిర్వహించే వ్యవసాయ రైతాంగ సదస్సు చరిత్రలో నిలుస్తుందన్నారు. గోదావరి జలాలను ఉమ్మడి జిల్లాలోని అన్ని ప్రాంతాలకు అందించేందుకు సీతారామ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టామని, 15న ప్రాజెక్టు కెనాల్ ద్వారా గోదావరి జలాలను వైరా రిజర్వాయర్‌లోకి సీఎం చేతులమీదుగా అనుసంధానం చేస్తామన్నారు. సీఎం రేవంత్‌రెడ్డికి ఉమ్మడి జిల్లాపై ఎంతో అభిమానం ఉందని, జిల్లాను అన్ని రంగాల్లో సీఎం సహకారంతో అభివృద్ధి చేస్తామన్నారు. రైతు సదస్సును ఈ ప్రాంత రైతులంతా కలిసి విజయవంతం చేయాలని తుమ్మల కోరారు. మంత్రి వెంట ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ తదితరులు ఉన్నారు.

ఎన్‌హెచ్‌లకు ఇరువైపులా సర్వీసు రోడ్లు

15న సీఎం రానున్నందున రహదారిపై గుంతలు పూడ్చాలి: తుమ్మల

ఖమ్మం, ఆగస్టు 8: నాగపూర్ – అమరావతి గ్రీన్‌ఫీల్డ్ జాతీయ రహదారికి ఇరువైపులా జిల్లా సరిహద్దుల వరకు సర్వీసు రోడ్లు ఏర్పాటు చేసేందుకు అసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ అధికారులకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు సూచించారు. జిల్లాలోని రైతులు ఈ రహదారి మీదుగా ప్రయాణించినా తమ పంట పొలాలకు వెళ్లేందుకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో చేపట్టిన జాతీయ రహదారుల అభివృద్ధిపై ఖమ్మంలోని తన క్యాంపు కార్యాలయంలో గురువారం నిర్వహించిన అధికారుల సమీక్షలో ఆయన మాట్లాడారు. ధంసలాపురం – బోనకల్లు రోడ్డు దగ్గర ఎగ్జిట్, ఎంట్రీ పాయింట్ల కోసం, సర్వీస్ రోడ్లు కోసం ప్రాజెక్టు డైరెక్టర్ నుంచి అనుమతి వచ్చినట్లు చెప్పారు. ఈ నెల 15న సీఎం రేవంత్‌రెడ్డి వైరా నియోజకవర్గంలో పర్యటించనున్నందున ఖమ్మం – అశ్వారావుపేట రహదారిపై ఏర్పడిన గుంతలను పూడ్చాలని ఆదేశించారు. వైరా బ్రిడ్జిపై అవసరమైన మరమ్మతు పనులు చేపట్టాలని సూచించారు.

బురద రోడ్లపై నాట్లు వేసి నిరసన

చంద్రుగొండలో డబుల్ బెడ్‌రూం కాలనీవాసుల ఆవేదన

చంద్రుగొండ, ఆగస్టు 8 : 'అసలే వర్షాకాలం. కాలనీలోని అంతర్గత రోడ్లన్నీ బురదమయం. కాలుతీసి కాలువేయలేని పరిస్థితి. ఈ రోడ్లపై ఎలా నడవాలి. ఎన్ని రోజులు మాకీ పరీక్ష' అంటూ అధికారుల తీరును నిరసిస్తూ చంద్రుగొండ మండల కేంద్రంలోని డబుల్ బెడ్‌రూం కాలనీవాసులు బురద రోడ్లపై నాట్లు వేసి గురువారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కాలనీవాసులు పలువురు మాట్లాడుతూ తమ కాలనీలో మట్టి రోడ్లతో ఇబ్బంది పడుతున్నామని, వర్షాకాలం కావడంతో బురదమయం అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీని గురించి అధికారులకు మొరపెట్టుకున్నా పట్టించుకోవడం లేదని, కనీసం గ్రావెల్ కూడా పోయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. బురదతో దోమలు పెరిగి జ్వరాల బారిన పడుతున్నామని పేర్కొన్నారు. అధికారులు రోడ్లు బాగు చేయకపోతే ఐటీడీఏ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాలు చేపడుతామని వారు హెచ్చరించారు.

పదకొండైనా తెరుచుకోని బడి

ఆవరణలోనే విద్యార్థుల పడిగాపులు

కరకగూడెం, ఆగస్టు 8 : శ్రీరంగాపురం ప్రాథమిక పాఠశాల ఉదయం 11 గంటలైనా తెరుచుకోకపోవడంతో విద్యార్థులు ఆరుబయటే పడిగాపులు కాశారు. ఉదయం 9 గంటలకే పాఠశాలకు చేరుకున్న విద్యార్థులు ఉపాధ్యాయుల కోసం ఎదురుచూసి దిక్కుతోచని స్థితిలో ఆవరణలోనే ఉండిపోయారు. పాఠశాల తాళం తీసే వారు లేకపోవడంతో వర్షానికి బిక్కుబిక్కుమంటూ గడిపారు. దీనిపై ఎంఈవో వీరస్వామిని వివరణ కోరగా.. టీచర్లు సెలవు పెడితే వేరే పాఠశాలలో ఉన్న ఇద్దరు ఉపాధ్యాయులు సమన్వయం చేసుకోవాలి. అప్పుడు కూడా సాధ్యం కాకపోతే ఆ విషయం నా వరకు వస్తే పరిశీలించి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటా. కాగా.. మండలం పూర్తి ఏజెన్సీ ప్రాంతం కావడంతో ఉపాధ్యాయులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ సమయపాలన పాటించడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

మంత్రి పొంగులేటి కారు టైరు పంక్చర్

వెంటనే అప్రమత్తమై పక్కకు నిలిపిన డ్రైవర్

వైరారూరల్, ఆగస్టు 8 : మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రయాణిస్తున్న వాహనం జాతీయ రహదారిపై పంక్చర్ కావడంతో సిబ్బంది వెంటనే అప్రమత్తయ్యారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మంలోని తన నివాసం నుంచి మంత్రి పొంగులేటి ఏపీ రాష్ట్రం పశ్చిమగోదావరి జిల్లా చింతలపూడి మండలం ప్రగడవరం గ్రామంలో ఓ ప్రైవేటు కార్యక్రమానికి కాన్వాయ్‌తో గురువారం బయలుదేరారు. ఈ క్రమంలో వైరాలోని హె లెవల్ వంతెన దిగిన తర్వాత జాతీయ రహదారిపై మంత్రి ప్రయాణిస్తున్న ల్యాండ్ క్రూజర్ వాహనం వెనుక టైర్ పంక్చర్ అయ్యింది. దీంతో అప్రమత్తమైన డ్రైవర్ కారును వెంటనే నిలిపివేశాడు. కాన్వాయ్ కొద్దిసేపు నిలిచిపోయింది. తర్వాత స్పేర్ వెహికిల్‌లో అక్కడి నుంచి పొంగులేటి ప్రగడవరం వెళ్లిపోయారు.

మిస్సింగ్ కేసు నమోదు

అశ్వారావుపేట టౌన్, ఆగస్టు 8: కుటుంబ కలహాల నేపథ్యంలో ఇంట్లో నుంచి భర్త వెళ్లిపోవడంతో భార్య ఫిర్యాదు మేరకు గురువారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై శివరామకృష్ణ తెలిపారు. పట్టణంలోని దొంతికుంట కాలనీకి చెందిన జక్కుల కిశోర్ మద్యం తాగి ఇంటికి వస్తుండేవాడు. ఈ నెల 4న కూడా మద్యం తాగి వచ్చిన కిశోర్‌ను భార్య సునీత నిలదీయడంతో ఇద్దరి మధ్య గొడవ జరగడంతో కృష్ణ అదేరోజు ఇంట్లో నుంచి వెళ్లిపోయాడు. భార్య ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఇద్దరు మావోయిస్టుల లొంగుబాటు

వివరాలు వెల్లడించిన భద్రాద్రి ఎస్పీ రోహిత్ రాజు

కొత్తగూడెం క్రైం, ఆగస్టు 8: తెలంగాణ రాష్ట్ర మావోయిస్టు పార్టీకి చెందిన ఇద్దరు సభ్యులు భద్రాద్రి జిల్లా పోలీసులు, సీఆర్‌పీఎఫ్ 141వ, 81వ బెటాలియన్ల అధికారుల ఎదుట స్వచ్ఛందంగా లొంగిపోయారు. ఈ వివరాలను భద్రాద్రి ఎస్పీ రోహిత్ రాజు గురువారం కొత్తగూడెంలో వెల్లడించారు. ఆయన కథనం ప్రకారం.. తెలంగాణ రాష్ట్ర మావోయిస్టు పార్టీ శబరి ఏరియా కమిటీ సభ్యుడు వెట్టి లక్ష్మయ్య అలియాస్ కల్లు, ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర మావోయిస్టు పార్టీ గొల్లపల్లి లోకల్ ఏరియా స్క్వాడ్ (ఎల్‌వోఎస్) సభ్యుడు మల్లం దేవా పోలీసుల ఎదుట లొంగిపోయారు. చర్ల మండలం కిష్టారంపాడు గ్రామానికి చెందిన లక్ష్మయ్య 2021లో చర్ల–శబరి ఏరియా కమిటీ మిలీషియా కమాండర్ వెట్టి దేవా అలియాస్ బాలు వద్ద మిలీషియా సభ్యుడిగా చేరాడు. అతడి వద్దే ఉంటూ పార్టీకి నిత్యావసర సరుకులు, పార్టీ ఆదేశించిన పనులు చేస్తూ 2022 అక్టోబర్‌లో దళ సభ్యుడిగా పదోన్నతి పొందాడు. కొన్ని రోజులు భద్రాద్రి కొత్తగూడెం – అల్లూరి సీతారామరాజు డివిజన్ కమిటీ సభ్యుడు ఆజాద్‌కు గార్డుగా పనిచేశాడు. అనంతరం కొన్ని రోజులకు చర్ల ప్లాటూన్‌లో దళ సభ్యుడిగా పని చేసి.. 2023లో శబరి ఏరియా కమిటీకి బదిలీ అయ్యాడు. ఛత్తీస్‌గఢ్ సుక్మా జిల్లా గొల్లపల్లి గ్రామానికి చెందిన మల్లం దేవా 2007 నుంచి 2015 వరకు మావోయిస్టు పార్టీకి చెందిన బాలల సంఘంలో పనిచేశాడు. అదే సంవత్సరంలో గొల్లపల్లి ఎల్‌వోఎస్ కమాండర్ మడకం ఉంగల్ అలియాస్ ఎర్రాల్ వద్ద సభ్యుడిగా చేరి.. 2017లో మిలీషియా కమాండర్‌గా పదోన్నతి పొందాడు. 2020లో దళ సభ్యుడిగా పదోన్నతి పొంది ఇప్పటి వరకు గొల్లపల్లి దళ సభ్యుడిగా పనిచేశాడు. గొల్లపల్లి ఎల్‌వోఎస్ కమాండర్ ఎర్ర దాదా (డీవీసీ) మరణానంతరం అతడి స్థానంలో దేవా ఇన్‌చార్జిగా పనిచేశాడు.

స్వచ్ఛందంగా లొంగిపోయారు: ఎస్పీ

ఈ సందర్భంగా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ.. మావోయిస్టు పార్టీ నేతల వేధింపులు తాళలేక చాలామంది సభ్యులు లొంగిపోడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. జిల్లా పోలీసులు ఏర్పాటు చేసిన 'ఆపరేషన్ చేయూత'లో పాల్గొన్న వారి కుటుంబ సభ్యులు అవగాహన పొంది.. మావోయిస్టు పార్టీలో పనిచేస్తున్న వారిని బయటికి తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. ఇందులో భాగంగానే లక్ష్మయ్య, దేవాలు సత్ప్రవర్తన కలిగి జనజీవన స్రవంతిలో కలిసేందుకు వచ్చి స్వచ్ఛందంగా లొంగిపోయినట్లు తెలిపారు. లొంగిపోయి సాధారణ జీవనం గడపాలనుకునే దళ సభ్యులు వారి కుటుంబ సభ్యుల ద్వారాగానీ లేదా స్వయంగాగానీ వచ్చి దగ్గరలోని పోలీస్ స్టేషన్లలో లొంగిపోవచ్చని సూచించారు. లొంగిపోయే మావోయిస్టులకు జీవనోపాధి, పునరావాసం కల్పించేందుకు తమ యంత్రాంగం కృషి చేస్తుందని తెలిపారు.



నేడే బ్రహ్మాండమైన విడుదల
INFINITI FILM VENTURES
Sree Siri Sai CINEMAS
IN THEATRES AUGUST 9TH
VIJAY ANTONY
తుపాకి
S.D.VIJAY MILTON
SCRIPT | DOP | DIRECTION SD VIJAY MILTON
PRODUCED BY KAMAL BOHRA | D. LALITHAA | B.PRADEEP | PANKAJ BOHRA
సంధ్య 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
రాజధాని డీలక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
అంజలి 70 ఎ/సి - సికింద్రాబాద్
రామకృష్ణ 70ఎంఎం ఎ/సి - అబిడ్స్
స్వప్న - కాటేదాన్ SVC CINEMAS శివశక్తి - కాప్రా
PVR ఆర్.కె - బంజారాహిల్స్
PVR పెంట్రల్‌మాల్- పంజాగుట్ట
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్- మాదాపూర్
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి
PVR గలేరియా - పంజాగుట్ట
PVR పివిఆర్ - మూసారంబాగ్
PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి
PVR ఐకాన్ - హైటెక్ సిటీ
PVR ATRIUM మాల్-గచ్చిబౌలి
PVR ఎస్2 ఎ/సి - మల్లాపూర్
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ
INOX ఎం.పి.మాల్- కాచిగూడ
INOX పశ్చిమ్‌నెక్లిప్ మాల్ - కూకట్‌పల్లి
INOX అశోక ఎ/సి - వై.జంక్షన్
AMR ఎఎంఆర్- మౌలాలి
MOVIETIME ప్లాటినమ్-అమీర్‌పేట్
MOVIETIME స్కైమాల్-సనత్‌నగర్
MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి
Cinepolis లులు మాల్- కూకట్‌పల్లి
Cinepolis CCPL- మల్కాజ్‌గిరి
Cinepolis డి.ఎస్.ఎల్-ఉప్పల్
Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్
సుధ ఎ/సి - శాలిబండ
మీరజ్ పినిమాస్- దిల్‌సుఖ్‌నగర్
మీరజ్ పినిమాస్ - ఐడిపిఎల్
మీరజ్ పినిమాస్ - చందానగర్
రాఘవేంద్ర- మల్కాజ్‌గిరి
లక్ష్మినరసింహా- మియాపూర్
SVC వెంకటేశ్వర గద్వాల్
పార్థసారథి - కల్వకుర్తి
వెంకటేశ్వర ఎ/సి - ఆమన్‌గల్
వనయాంబ - ముక్తిపాడు
వెంకటేశ్వర ఎ/సి - వనపర్తి
పరమేశ్వర ఎ/సి - కొత్తకోట
నల్గొండ జిల్లా
పివిఎస్ సినీమ్యాక్ - నల్గొండ
వెంకటేశ్వర ఎ/సి - కోదాడ
విష్